www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 2 డిసెంబర్ 2023



నేడు, రేపు ఓటర్ జాబితాపై ప్రత్యేక శిబిరాలు

తిరుపతి టౌన్ : తిరుపతి అసెంబ్లీ నియోజక వర్గవు పరిధిలో కొత్త ఓటర్ల నమోదుకు, సవరణలకు సంబంధించి డిసెంబర్ 2, 3 తేదీల్లో ప్రత్యేక శిబిరాలను ఆయా పోలింగ్ కేంద్రాల్లో నిర్వహిస్తున్నట్లు ఓటర్ నమోదు అధికారి, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఎఎస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 167 తిరుపతి అసెంబ్లీ నియోజక వర్గవు పరిధిలోని 267 పోలింగ్ కేంద్రంలో బూత్ లెవల్ అధికారులు ఉదయం 10 గంటలనుండి సాయంత్రం 5 గంటల వరకు వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రములందు ముసాయిదా ఓటర్ల జాబితాలతో వుంటారని, ఓటర్లు తమ పేర్లను ఓటర్ల జాబితాలో సరిచూసుకో వచ్చునని, ఒకవేళ తమ పేరు ఓటర్ల జాబితాలో లేనిచో ఫారం 6తో కొత్తగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు.


ఆటో కార్మికుల సమావేశంలో మాట్లాడుతున్న జిబిఎస్ మణ్యం

ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - తిరుపతి టౌన్


ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఈ చలానాలను రద్దు చేయాలని, అక్రమ జరిమానాలను విధించరాదని సిఐటియు జిల్లా అధ్యక్షులు జిబిఎస్ మణ్యం, ఉపాధ్యక్షులు వందవాసి నాగరాజు అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆటో కార్మికులను ఆదుకోవాలన్నారు. తిరుపతి ఎంబి భవన్‌లో సిఐటియు జిల్లా కార్యాలయంలో సంఘం జిల్లా కార్యదర్శి తంజావూరు మురళి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిబిఎస్ మణ్యం, వందవాసి నాగరాజు మాట్లాడుతూ ఆటో అండ్ ట్రాలీ వెహికల్స్ కార్మికులందరూ ఐక్యంగా ముందుకెళ్లాలన్నారు. కోట్లాదిమంది ఉపాధి పొందుతున్న ట్రాన్స్‌పోర్టు రంగంలో ఎంవి యాక్ట్ సవరణ ద్వారా ప్రైవేట్ కంపెనీలు లాభాలే పరమావధిగా విపరీతంగా ఆయిల్ ధరలు పెంచుతున్నారన్నారు. ఈ చలానాలు, ఆటోట్రాలీ, టాటా ఏసీలు, గూడ్స్ ఆటోల ధరలు, మెయింటెనెన్స్ విపరీతంగా పెరిగిందన్నారు. దీనికితోడు ఆర్టీవో అధికారులు, ట్రాఫిక్ పోలీసులు విపరీతంగా అక్రమ జరిమానాలు విధిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.సుధాకర్, సిఐటియు నాయకులు టి.సుబ్రమణ్యం, నగర ప్రధాన కార్యదర్శి కె.వేణుగోపాల్, అధ్యక్షులు పి.మునిరాజా, పి.బుజ్జి, పి.చిన్నా, ఎ.రాధాక్రిష్ణ, యూనియన్ నాయకులు వాసు, సురేష్, బాదుల్లా, గంగాధరం, ఎన్వీ రమణ, శ్రీనివాసులు పాల్గొన్నారు.

శ్రీవారి మొక్కు తీర్చుకున్న చంద్రబాబు

ప్రజాశక్తి - తిరుమల

తెలుగు జాతి ప్రపంచంలో నెం. 1 గా ఉండాలని, ఆ సంకల్పంతో పని చేస్తానని టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. శుక్రవారం ఉదయం శ్రీవారిని చంద్రబాబు నాయుడు దంపతులు దర్శించుకున్నారు. గర్భాలయంలో స్వామివారి మూలవిరాట్టును దర్శించి, హుండీలో కానుకలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అధికారులు శేషవస్త్రం కప్పి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామి పాదాల చెంత పుట్టి అంచెలంచెలుగా ఎదిగి ప్రజా సేవకు అంకితమయ్యానని, వెంకటేశ్వర స్వామి తమ ఇంటి దైవమని, ఏ పనైనా ఆయన్ను తలచుకునే ప్రారంభిస్తానని అన్నారు. 2003 శ్రీవారి బ్రహ్మోత్సవాల సమయంలో అలిపిరి వద్ద తనపై ప్రమాదం జరిగినపుడు తనకు ఆ వెంకటేశ్వర స్వామి ప్రాణ భిక్ష పెట్టారన్నారు. తాజాగా తనకు కష్టం వచ్చినపుడు వెంకటేశ్వరస్వామిని మొక్కుకున్నానని, మొదటగా ఆయన దర్శనం చేసుకున్న తర్వాతే మిగతా కార్యక్రమాలు చేపట్టాలని అనుకున్నానన్నారు. కష్ట సమయంలో తనకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఆయనతో పాటు మాజీ మంత్రులు పనబాక లక్ష్మి, అమరనాథరెడ్డి, తిరుపతి మాజీ ఎంఎల్‌ఏ సుగుణమ్మ తదితరులు ఉన్నారు.


తిరుమల శ్రీవారి సేవలో చంద్రబాబు దంపతులు


డయల్ యువర్ ఈవోలో ఎవి ధర్మారెడ్డి

శ్రీవారి లడ్డు నాణ్యత లేదు

'డయల్ యువర్ ఈఓ'లో భక్తుల ఫిర్యాదు

ప్రజాశక్తి- తిరుమల

తిరుమలలో శ్రీవారి ఆర్జిత సేవల ఆఫ్ లైన్ డిప్ లో ఎన్ఎంఎస్‌లు వంటి అవకాశం లేదని డయల్ యువర్ ఈవో కార్యక్రమం ద్వారా భక్తులు తెలిపినట్లు ఈవో ధర్మారెడ్డి తెలిపారు. ఆఫ్ లైన్ డిప్ ద్వారా సేవ టిక్కెట్లు పొందిన భక్తులకు ఈ అవకాశాన్ని పొందేలా వెబ్ సైట్లో మార్పులు చేస్తామన్నారు. శుక్రవారం స్థానిక అన్నమయ్య భవనంలో డయల్ యువర్ ఈవో కార్యక్రమం నిర్వహించి 24 మంది భక్తుల సూచనలు సందేహాలను తెలుసుకున్నారు. స్వామివారి లడ్డుప్రసాదంలో నాణ్యత బాగాలేదని చక్కెర శాతం ఎక్కువగా వస్తుందని ఫిర్యాదు చేయగా లడ్డు విక్రయశాలలో లడ్డు ప్రసాదం తయారీలో చక్కెర శాతం తక్కువగా పోటు కార్మికులను ఆదేశించారు. పది రోజుల పాటు జరిగే వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వార దర్శనానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ఇప్పటికే శ్రీవాణి ట్రస్టు,రూ 300 ప్రత్యేక దర్శన టికెట్లను ఆన్ లైన్ ద్వారా జారీ చేశామని, సర్వ దర్శన టోకెన్ల జారీపై సమగ్ర కార్యాచరణ చేస్తున్నామన్నారు. నవంబరు నెలలో 19.73 లక్షల మంది శ్రీవారిని దర్శించుకున్నారని, హుండీ ఆదాయం ద్వారా 108.46 కోట్లు లభించిందన్నారు. 97.47 లక్షల లడ్డు ప్రసాదం విక్రయాలు జరిగాయని తెలియజేశారు.

'విజిలెన్స్' వేధింపులకు విద్యార్థి బలి: ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - క్యాంపస్

తిరుపతి పట్టణంలోని టిటిడి అనుబంధ ఎస్వీ ఆర్ట్స్ కళాశాలలో బి.కామ్ (సిఎ) చదువుతున్న విద్యార్థి ఎస్.జితేంద్ర కుమార్ మరణానికి కారణమైన విజిలెన్స్ అధికారులు, ప్రిన్సిపాల్ నారాయణమ్మను తక్షణమే అరెస్ట్ చేసి విధుల నుండి తొలగించి మతిపై విచారణ జరిపించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.మాధవ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూలు జిల్లా హాలహర్వి మండలం సిరుగాపురం గ్రామానికి చెందిన జితేంద్ర కుమార్ ఎస్వీ ఆర్ట్స్ కళాశాల నందు బి.కామ్ (సిఎ) చదువుతున్నాడని, గురువారం రాత్రి హాస్టల్ లో ఉన్న ఫైర్ ఆక్సిడెంట్స్ అత్యవసరాల కోసం ఏర్పాటు చేసిన గ్యాస్ లతో ఆడుకున్నారని అతడిని విజిలెన్స్ అధికారులు చితకబాది అతని దగ్గర నుండి బలవంతంగా క్షమాపణ లేఖ రాయించారని, మనస్థాపం చెందిన విద్యార్థి శుక్రవారం పాకాల రైల్వే స్టేషన్ దగ్గర లో రైలు కింద పడి బలవన్మరణానికి పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. విజిలెన్స్ అధికారులు విద్యార్థులను రెగ్యులర్ గా కొడుతున్నారని, ప్రిన్సిపాల్ దష్టి కి తీసుకెళ్లినా ఏ మాత్రం స్పందించడం లేదని, తక్షణమే నారయణమ్మను తొలగించి విచారణ జరిపి విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

పరిశ్రమలకు రూ. 1.43 కోట్ల ప్రోత్సాహకాలు : కలెక్టర్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

పరిశ్రమల పరిశీలన కమిటీకి అందిన మేరకు 23 పరిశ్రమలకు ప్రోత్సాహకాలు రూ. 1.43 కోట్లు అందించడానికి ఆమోదం తెలిపినట్లు కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం జూన్, 2023 నాటికి ఎగుమతులు రూ. 4947 కోట్లుగా ఉందని తెలిపారు. శుక్రవారం ఉదయం స్థానిక కలెక్టరేట్‌లో జిల్లా పరిశ్రమల ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ (డి.ఐ.ఈ.పి.సి) సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఉపాధి కార్యక్రమం (పి.ఎం.ఈ.జి.పి.) సమీక్షిస్తూ 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను లబ్దిదారుల నుండి అందిన దరఖాస్తులను పరిశీలిస్తే 268 యూనిట్ల లక్ష్యానికి గాను 558 యూనిట్లు మంజూరు చేయగా 346 గ్రౌండింగ్ అయ్యాయని, మిగిలిన వాటి మంజూరు కొరకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అర్హత మేరకు సత్వరమే యూనిట్లు మంజూరు, పెండింగ్ దరఖాస్తుల గ్రౌన్డింగ్ చేయాలని, ఈ ఆర్థిక సంవత్సరం నిర్దేశించబడిన లక్ష్యాలను చేరుకునేలా ప్రణాళికా బద్ధంగా పనిచేయాలని సూచించారు. సింగిల్ డెస్క్ విధానంలో ఏప్రిల్ 2023 నుండి 550 పరిశ్రమలకు గాను 450 అనుమతులు ఇచ్చామని, మరో 41 పరిశీలనలో ఉన్నాయని తెలిపారు. అధికారులు వివరిస్తూ 500 మందికి పైన కార్మికులు పనిచేస్తున్న 25 పరిశ్రమలను తనిఖీ చేశామని పరిశ్రమలో మెరుగైన చర్యలకు ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. 100 నుండి 250 మధ్య కార్మికులు గల పరిశ్రమలను తనిఖీ చేస్తున్నామన్నారు. జిల్లాలో ఏపిఐఐసి తిరుపతి ద్వారా భూమి కేటాయించబడిన 146 పరిశ్రమలు, నాయుడుపేట స్పెషల్ జోన్ ద్వారా భూమి కేటాయించబడిన 70 పరిశ్రమలు వివిధ దశల్లో వున్నాయన్నారు. త్వరితగతిన ఉత్పత్తులు ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ప్రతాప్ రెడ్డి, జోనల్ మేనేజర్ ఏపిఐఐసి తిరుపతి డిప్యూటీ జడ్ ఎం జవహర్ బాబు, తిరుపతి స్పెషల్ జోన్ అధికారి విజయరత్నం, డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ రామకష్ణ రెడ్డి, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ నరేంద్ర, పీడీ డి ఆర్ డి ఏ జ్యోతి, మెప్మా రాధమ్మ, జిల్లా అగ్నిమాపక అధికారి రమణయ్య పాల్గొన్నారు.





వేలంలో ఇంటిని దక్కించుకున్న మోహన్

తిరుపతి టౌన్ : తిరుపతి కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ ఆధ్వర్యంలో కస్తూరిబాయ్ సందు వీధిలో ఉన్న ఓ ఇంటిని ఈనెల 8 వ తేదీ వేలం పాట నిర్వహించారు. మోహన్ అనే వ్యక్తి అత్యధికంగా ధర పలకడంతో టౌన్ బ్యాంక్ అధికారులు ఆయనకి సేల్స్ కన్ఫర్మేషన్ సర్టిఫికెట్ను అందజేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ బ్యాంక్ ఎండి ఏ శివకుమార్ రెడ్డి, మేనేజర్ పి వినోద్ బాబు, చీఫ్ మేనేజర్ వి వెంకటేసన్, చీఫ్ అకౌంటెంట్ ఎం చంద్రబాబు పాల్గొన్నారు

ముగ్గురికి జీవిత ఖైదు

గూడూరు రూరల్ : గూడూరు కోర్టు నందు 2015 వ సంవత్సరంలో నాయుడుపేటలో జరిగిన లారీ డ్రైవర్ హత్య కేసులో ముగ్గురు నిందితులకు శుక్రవారం ఏడో జిల్లా అదనపు జడ్జి షమ్మీ పర్వీన్ సుల్తానా బేగం జీవిత ఖైదు తీర్పునిచ్చారు. అనంతరం నిందితులకు ఒక్కొక్కరికి 12 వేల రూపాయలు చొప్పున జరిమానా విధించారు. ఈ హత్య కేసులో నిందితులైన వెంకటేష్, సుబ్బా రామి రెడ్డి, అవినాష్ లు ప్రకాశం జిల్లా కు చెందిన వారు..

వర్షానికి కూలిన ఇంటి గోడ

ప్రజాశక్తి -తిరుపతి టౌన్ వారం రోజులుగా తిరుపతి జిల్లాలో వర్షాలు కురుస్తున్నాయి. శుక్రవారం తిరుపతి యాదవ్ వీధిలో ఓ పురాతన ఇల్లు వర్షానికి బాగా తడిసి మొదటి అంతస్తు ప్రహరీ గోడ కూలిపోయింది. అయితే అక్కడ రాకపోకలు సాగిస్తున్న వారు, పురాతన భవనంలో ఉంటున్న వారికి ఎటువంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో ఇటు ప్రజలు, అటు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. కూలిన పురాతన ఇంటి యాజమాన్యం వారిని ఇల్లు ఖాళీ చేయాలని టౌన్‌ప్లానింగ్ అధికారులు ఆదేశించారు. శిథిలాలను వాహనాల ద్వారా తొలగించారు. కమిషనర్ హరిత స్పందిస్తూ పురాతన భవనాల్లో ఉండేవారికి తక్షణమే నోటీసులు ఇచ్చి ఖాళీ చేయించాలని ఆదేశించారు. కూలిపోయే భవనాలను వెంటనే కూల్చేయాలన్నారు. డిసిపి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ పురాతన భవనాలకు ఇప్పటికే నోటీసులు అందజేశామని, కొంతమంది ఖాళీ చేయాలన్నారు.



'అమర' పాఠశాలలో మాక్ పార్లమెంట్

ప్రజాశక్తి- రేణిగుంట మండలంలోని కరకంబాడి నందు గల అమర రాజా విద్యాలయంలో మాక్ పార్లమెంట్ నిర్వహణ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు గ్లోరీ దేవ ప్రియ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మండలంలోని కరకంబాడి సమీపంలో గల అమర రాజా పాఠశాల నందు విద్యార్థులు మాక్ పార్లమెంట్లో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ జయంతి పాల్గొన్నారు.

జేపీ శునక్‌రాజు వర్ధంతికి అన్నదానం



తిరుపతి సిటీ : జిత్తు జువెలరీస్ వ్యవస్థాపకులు జేపీ శనక్ రాజు 15వ వర్ధంతి వేడుకలు సందర్భంగా వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శుక్రవారం తిరుపతి నగరంలో వివిధ ప్రాంతాలలోని పేదలకు అన్నదానం, వస్త్రదానం చేశారు. ఇందులో భాగంగా కపిల్ తీర్థం, అలిపిరి, రుయా హాస్పిటల్ ప్రాంతాలలోని సుమారు 1500 మందికి అన్నదానం చేశారు. ఫుట్ పాత్ లపై ఆదరణ లేని నిరాశ్రయులకు వస్త్రాలు, దుప్పట్లు పంపిణీ చేశారు. దీనికి ముందు జేపీ శనక్ రాజ్ చిత్రపటానికి పుష్పాంజలు ఘటించి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిత్తు జువెలరీస్ అధినేత జితేందర్ మాట్లాడుతూ తన తండ్రి జెపి శనక్ రాజ్ ప్రతి ఏడాది జయంతి, వర్ధంతి రోజున పలు సేవా కార్యక్రమాలతో పేదలకు ఆదరణ కల్పిస్తున్నామన్నారు. దేవేందర్, ప్రవీణ్, రాకేష్, రాజేందర్, యువరాజ్, పియూస్, రాజ్విర్, జస్వ, లీల, కాంత, రాఖీ, సుష్మ పాల్గొన్నారు.

వెలుగు ఎపిఎంపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి : సిపిఎం

ప్రజాశక్తి - వెంకటగిరి

కులవివక్షతో దళితురాలికి లోను రానివ్వకుండా చేసిన వెలుగు ఎపిఎంపైనా, గ్రూపు సభ్యులపైనా అట్రాసిటీ కేసు నమోదు చేయాలని సిపిఎం వెంకటగిరి ఏరియా ఆర్గనైజర్ వడ్డిపల్లి చెంగయ్య ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. గ్రూపు సభ్యులు ఎనిమిది మంది, బాలాయపల్లి వెలుగు ఎంపిఎం శ్రీనివాసులు కలిసి దళితురాలికి 80వేలు సంఘం లోను రాకుండా చేశారన్నారు. సుబ్బమ్మ అనే దళితురాలిని పెత్తందారులుగా ఉన్న గ్రూపు సభ్యులు పొదుపు గ్రూపు నుంచి తొలగించాలని తీర్మానం చేశారన్నారు. ఆమెకు లోను ఇస్తే తామంతా గ్రూపు నుంచి వైదొలగిపోతామని బెదిరించారన్నారు. దళితురాలు తనకు జరిగిన అన్యాయంపై పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా ఇంతవరకూ కేసు నమోదు చేయలేదన్నారు. ఎస్ఐ స్పందించి దళితురాలికి న్యాయం చేయాలని పేర్కొన్నారు.

ఆక్టోపస్ దళం మాక్ డ్రిల్

తిరుపతి సిటీ : శ్రీ గోవిందరాజ స్వామివారి ఆలయంలో శుక్రవారం ఉదయం ఆక్టోపస్ దళం మాక్ డ్రిల్ నిర్వహించింది. ఉగ్రవాదులు చొరబడినప్పుడు ఎలా ఎదుర్కోవాలి, భక్తులను ఎలా రక్షించాలి అనే విషయాలను మాక్ డ్రిల్ ద్వారా చేసి చూపారు. ఆక్టోపస్ ఎస్పీ బి.రవిచంద్రన్ పర్యవేక్షణలో డిఎస్‌పి బి.కష్ణ ఆధ్వర్యంలో గోవిందరాజ స్వామివారి ఆలయంలో మాక్ డ్రిల్ నిర్వహించారు. ఉగ్రదాడి జరిగినప్పుడు ఎలా వ్యవహరించాలనే అంశంపై ఆలయ సిబ్బందికి, సివిల్ పోలీసులకు, రిజర్వు పోలీసులకు, వైద్య సిబ్బందికి క్షుణ్ణంగా వివరించారు. ఈ ఆపరేషన్ లో ఆలయం ఏఈవో ముని కష్ణారెడ్డి, ఎవిఎస్వో నారాయణ, వీఐ వెంకటరమణారెడ్డి, సూపరింటెండెంట్లు నాగరాజు, మోహన్ పాల్గొన్నారు.


తిరుపతిలో 'ఉపేంద్ర గాడి అడ్డా' సందడి

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

ఎస్ఎస్ఎల్ఎస్ క్రియేషన్స్ సంస్థ నిర్మాణంలో రూపొందిన ఉపేంద్ర గాడి అడ్డా సినిమా విడుదల సందర్భంగా థియేటర్ ల వద్ద హీరో మిత్రులు, అభిమానులు బాణా సంచాలూ కాల్చి డప్పులతో సందడి చేశారు .తిరుపతి గ్రూప్ థియేటర్స్ లోని సి.వి.ఎస్ థియేటర్లో శుక్రవారం ఉదయం ఉపేంద్రగాడి అడ్డా చిత్రం విడుదల సందర్భంగా అభిమానులు మాట్లాడుతూ ఆర్యన్ సుభాన్ దర్శకత్వంలో కంచర్ల ఉపేంద్ర హీరోగా, సావిత్రి క్రిష్ణ హీరోయిన్ గా, కంచర్ల అచ్యుతరావు నిర్మాతగా నిర్మించిన ఉషేంద్ర గాడి అడ్డా చలన చిత్రం డిసెంబర్ 1 న అన్ని ప్రాంతాలలో విడుదల అవుతుందని తెలిపారు .ఈ చిత్రంలోని హీరోకు 6 సినిమాలు నిర్మాణం జరుగుతున్నాయని సినిమాలో వచ్చిన డబ్బులతో అనాథలకు ట్రస్ట్ సేవా కార్యక్రమాలకు ఉపయోగిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమానికి ఏ ఆర్ వి . నాణేంద్రకమార్, భావన చిన్నతయి -గోపికష్ణ, మురళీమోహన్ రెడ్డి, కిరణ్ పాల్గొన్నారు.



స్విమ్స్ ఫిజియోథెరపి వైద్యులకు అవార్డులు


అభినందిస్తున్న మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) ఫిజియోథెరపీ విభాగపు వైద్యులకు చెన్నైలోని శ్రీరామచంద్ర ఇన్ స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ లో నవంబర్ 29, 30- తేదీలలో రెండు రోజుల పాటు జరిగినటువంటి ఇంటర్నేషనల్ ఫిజియోథెరఫీ కొలిక్వియం-2023లో ఇచ్చిన ప్రజంటేషన్లకు మొదటి, తృతీయ అవార్డులు తీసుకున్నారని మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్ తెలిపారు. ఫిజియోథెరఫీ కాలేజీ డాక్టర్ కే .మాధవి, అసోసియేట్ ప్రొఫెసర్. డాక్టర్ వి.శ్రీకుమారి, అధ్యాపకులు డాక్టర్ కామేశ్వరి, రీసెర్చ్ స్కాలర్ ఎం. గోవింద నాయక్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. స్విమ్స్ ఫిజియోథెరపీ కాలేజ్ అధ్యాపకులు డాక్టర్ కామేశ్వరి, రీసెర్చ్ స్కాలర్ ఎం గోవింద నాయక్‌లక్ మొదటి, తతీయ బహుమతులు అందుకున్నారు.

'ఎయిడ్స్'పై ప్రజల్లో జాగృత ర్యాలీలు



పాకాలలో..



తిరుపతిలో..

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం), యంత్రాంగం

తిరుపతి-కరకంబాడి మార్గంలోని శ్రీరామ ఇంజనీరింగ్ కళాశాల జాతీయ సేవా విభాగం, ఉమెన్ ప్రొటెక్షన్, ఉమెన్ ఎంపవర్మెంట్ విద్యార్థులు ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పాల్గొని తిరుపతి నగర పరిధిలోని మెటర్నిటీ హాస్పిటల్ వద్ద నుండి ప్రారంభమై శ్రీ వెంకటేశ్వర ఆడిటోరియం వరకు ర్యాలీగా వెళ్తూ ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రజలను జాగతి పరచడానికి నినాదాలు చేశారు. ప్రిన్సిపాల్ కె.జయచంద్ర, జాతీయ సేవ విభాగం ఆఫీసర్ యెస్.చక్రిశ్రీధర్, ప్రోగ్రాం కో ఆర్డినేటర్స్ మునిశంకర్, డి.పూర్ణచంద్రరెడ్డి, కన్వీనర్స్ టి.చంద్రకళ ,గ్రీష్మ, వాలంటీర్స్ పాల్గొన్నారు.

పాకాలలో.. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రధానాచార్యులు డాక్టర్ మొహిద్దీన్ ఆధ్వర్యంలో విద్యార్థులు ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు. ఎయిడ్స్‌బారిన పడకుండా ప్రతి ఒక్కరూ ముఖ్యంగా యువత జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మాసిలమని, అధ్యాపకులు చిట్టి కళావతి, రమేష్ కుమార్, మాధవి, ఆదిశంకర్ రెడ్డి పాల్గొన్నారు.

రేణిగుంటలో... తిరుపతికి చెందిన జఫన్యా కాలేజీ ఆఫ్ నర్సింగ్, ఒవిఆర్ కాలేజీ ఆఫ్ నర్సింగ్ సంయుక్తంగా నర్సింగ్ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. కరస్పాండెంట్ డాక్టర్ వి.విజయ భాస్కర యాదవ్, త్రిపురాదేవి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సదస్సులో నర్సింగ్ ప్రిన్సిపాల్ శ్రీజ మాట్లాడుతూ ఎయిడ్స్ అంటువ్యాధి కాదని, ఎయిడ్స్ రోగుల పట్ల సానుభూతి ఉండాలని, అంటరానివారిగా వారిని చూడరాదని అన్నారు. కళాశాల డైరెక్టర్ డా.సి. రమేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎయిడ్స్ కు మందు లేదని, నివారణ ఒక్కటే మార్గమని, అందువల్ల ప్రతి ఒక్కరూ ఎయిడ్స్ పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కళాశాల ఎఓ డా.ఎం. తంగరాజన్, రేణిగుంట సర్పంచ్ నగేష్ పాల్గొన్నారు.

చిన్నగొట్టిగల్లులో... వైద్యాధికారి డాక్టర్ శశికళ ఆధ్వర్యంలో భాకరాపేటలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆరోగ్యకేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ హెచ్ఐవిని ఎయిడ్స్‌గా అభివృద్ధి చెందకుండా ఆపగలిగే అవకాశం సరైన మందులతో ఉందన్నారు. పేదలకు గవర్నమెంట్ ఆస్పత్రుల్లో ఉచితంగా మందులు, చికిత్స ఇస్తున్నట్లు చెప్పారు.

పేదల పెన్నిధి... 'స్వర్ణ' ఆస్పత్రి..!

ప్రజాశక్తి-తిరుపతి సిటి





పేదల కాలనీల పెన్నిధిగా, నాణ్యమైన వైద్యానికి కేరాఫ్‌గా 'స్వర్ణ' హాస్పిటల్ నిలుస్తోందని ఆ ఆసుపత్రి అధినేతలు ప్రముఖ ఫిజిషియన్ డాక్టరు బి.రాజేష్‌కుమార్, ప్రముఖ గైనకాలజిస్టు డాక్టరు టి.స్వర్ణలత తెలిపారు. లీలామహల్ సర్కిల్ సమీపంలోని అక్కారాంపల్లిరోడ్డు, కొర్లగుంట ఎస్‌బిఐకి ఎదురుగా ఉన్న స్వర్ణ హాస్పిటల్‌లో వారు 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ ఎర్రమిట్ట, జీవకోన, రాజీవ్‌గాంధీకాలనీ, సత్యనారాయణపురం, తిమ్మనాయుడు పాళెం వంటి సమీప ప్రాంతాల్లో అధికంగా పేదలు, మధ్యతరగతి ప్రజలు నివసిస్తున్నారని, వారికి మెరుగైన, నాణ్యమైన వైద్యాన్ని అందించాలనే ఉద్దేశంతో 15 సంవత్సరాల క్రితం ఈ ప్రాంతంలో స్వర్ణ నర్సింగ్ హోంను స్థాపించామన్నారు. వ్యాపార దృక్పథంతో కాకుండా సేవాతత్పర్యం ఉండాలనే లక్ష్యంతో ముందుకెళ్లుతున్నామన్నారు. తక్కువ ఫీజుతో నాణ్యమైన వైద్యాన్ని అందిస్తున్నామన్నారు. సాధారణ వ్యాధులకు, స్త్రీల గర్భకోశ వ్యాధులు, స్త్రీ సంబంధిత వ్యాధులకు అత్యాధునిక పద్ధతుల్లో వైద్యం అందిస్తూ, అందరి మన్ననలను పొందామన్నారు. రోగులకు మరింత అధునాతన వైద్యాన్ని అందించాలనే ఉద్దేశంతో మల్టీ స్పెషల్ వైద్య సేవలను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. ఫిజిషియన్ వైద్య సేవలతో పాటు గైనకాలజీ, జనరల్ మెడిసిన్, పిడియాట్రిక్స్, అత్యవసర వైద్య సేవలు, ఎక్స్‌రే, స్కానింగ్, ల్యాబొరేటరీ సౌకర్యం కల్పించామన్నారు. 24 గంటలకు అత్యవసర వైద్యసేవలు అందుబాటులో ఉంటాయన్నారు. ప్రజలు సాధారణ వ్యాధులపై అవగాహన కల్గి, మూఢనమ్మకాలను నమ్మకుండా, అనారోగ్యం పాలైనప్పుడు అప్రమత్తతతో మెలిగి, వైద్యులను సంప్రదించి, వారి సలహాలు, సూచనలను పాటించాలని వైద్య చికిత్స పొంది, ఆరోగ్యవంతులుగా జీవించాలన్నారు. స్త్రీ సంబంధిత వ్యాధులు, గర్భకోశ వ్యాధులు వంటి వాటికి డాక్టరు స్వర్ణలత ఆధునాతన వైద్యసేవలను అందిస్తుందన్నారు. ముంబాయి నగరంలో గైనకాలజీ రంగంలో మెళకువలు గడించి, విజయనగరం మదర్ అండ్ చైల్డ్ హాస్పిటల్ (గోషా)లో మెడికల్ ఆఫీసర్‌గా సేవలందించిన అనుభవంతో వైద్యసేవలను అందిస్తూ, అందరి మన్ననలను పొందారన్నారు. త్వరలో ఆర్థోపెడిక్ విభాగపు వైద్యసేవలు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. వివరాలకు 9000660130 ఫోన్ నెంబరును సంప్రదించాలని కోరారు.

ప్రత్యేకతలు...

- -24 గంటలు అత్యవసర వైద్య చికిత్స.
- -అత్యధిక సౌకర్యాలతో మల్టీస్పెషల్ వైద్య సేవలు.
- -జనరల్ మెడిసిన్, ఫిజిషియన్ వైద్యసేవలు.
- -గైనకాలజీ, పిడియాట్రిక్స్.
- -అత్యాధునిక సాంకేతిక పరికరాలరతో ల్యాబొరేటరీ
- -24 గంటలూ ఫార్మశీ సౌకర్యం.
- -ఎక్స్‌రే, స్కానింగ్ సౌకర్యం.

రేపు పద్మశాలీల కార్తీక వనభోజనం

తిరుపతి(మంగళం): ఈ నెల 3న ఆదివారం పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శ్రీనివాసమంగాపురంలోని టిటిడి కళ్యాణ మండపంలో కార్తీక వనభోజనం మహోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ సేపూరి రామ్మోహన్, వెంకట శేషయ్యలు తెలిపారు. ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వనభోజనం సందర్భంగా ఉదయం నుండి సాయంత్రం వరకు అల్పాహారంతో పాటు భోజన సదుపాయం ఏర్పాటు చేశామన్నారు. పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందించనున్నామన్నారు. పద్మశాలి కుటుంబీకులకు ఉచిత వివాహ వేదిక ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు.

పెండింగ్ కేసులు పూర్తిచేసి బాధితులకు న్యాయం చేయండి

– పోలీసులకు ఎస్పీ ఆదేశం


రికార్డులు తనిఖీ చేస్తున్న ఎస్పీ పరమేశ్వరరెడ్డి

ప్రజాశక్తి -నాగలాపురం: దీర్ఘకాలికంగా పెండింగ్‌లో వున్న కేసుల దర్యాప్తును వేగవంతం చేసి బాధితులకు న్యాయం చేయాలని ఎస్పీ పి. పరమేశ్వర రెడ్డి పోలీసులను ఆదేశించారు. వార్షిక తనిఖీలలో భాగంగా నాగలాపురం పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ శుక్రవారం తనిఖీ చేసి ఎస్‌హెచ్‌ఓ, పోలీస్ స్టేషన్ సిబ్బంది పనితీరును సమీక్షించి జనరల్ డైరీ, కేసు డైరీ, కోర్టు క్యాలెండర్ వంటి పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ స్టేషన్‌లో దీర్ఘకాలంగా పెండింగ్‌లో వున్న కేసులను సకాలంలో దర్యాప్తు పూర్తి చేసి బాధితులకు సరైన న్యాయం చేయాలని ఆదేశించారు. వేద నారాయణస్వామి ఆలయ దర్శనార్థం నిత్యం భక్తులు ఇక్కడికి వస్తుంటారని, హైవే రహదారులపై నిరంతరం అప్రమత్తంగా ఉంటూ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టి, ప్రమాదకరమైన మలుపులు, రోడ్ క్రాసింగ్‌లను గుర్తించి అక్కడ సూచిక బోర్డులు, బారికేడ్లను, స్టాపర్లను ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా అరికట్టి, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. తరచూ రహదారులలో వాహనాల తనిఖీలను నిర్వహించి, ఎర్ర చందనం, మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అరికడుతూ నేరాలు జరగ కుండా నివారించాలన్నారు. నాటు సారా తయారీకి సంబం ధించిన గ్రామాలలో నిరంతరం ఆకస్మిక తనిఖీలు, కార్డెన్ అండ్ సెర్చ్, నాకాబంది నిర్వహించాలన్నారు. ఆపరేషన్ పరివర్తన కార్యక్రమాన్ని ఈ గ్రామాలలో విజయవంతంగా అమలు చేస్తూ పాత నేరస్తులకు, అనుమానితులకు కౌన్సెలింగ్ నిర్వహించి, ప్రభుత్వ పునరావాస సదుపాయాలు అందేలా చేయాలన్నారు. స్టేషన్ పరిధి లో ఉన్న కేడీలు, పాత నేరస్తులు, అనుమానితుల కదలికలపై ప్రత్యేక మైన నిఘా ఉంచాలని, నిర్జన ప్రదేశాల్లో మద్యపాన సేవించకుండా కట్టడి చేయాలని నిరంతరం గస్తీ కాసేందుకు బ్లూ కోల్ట్స్, బీట్ సిస్టం బలోపేతం చేసి, మరింత సమర్థవంతంగా పనిచేసే నేర నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఫిర్యాదులు స్వీకరించి చిన్న సమస్యగా ఉన్నప్పుడే ఇరు పక్షాలను పిలిపించి, వారితో మాట్లాడి వారిని రాజీ చేయాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని మహిళా సంరక్షణ కార్యదర్శుల పనితీరును సమీక్షించి మాట్లాడుతూ నేటి సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న ఈవ్ టీజింగ్, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, పోక్సో చట్టం వంటి విషయాల గురించి సంబంధిత విద్యా సంస్థలు, పారిశ్రామిక ప్రాంతాల్లో అవగాహన కల్పించి చైతన్య వంతులను చేసి ఎలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం వేద నారాయణ స్వామి ఆలయం, పల్లి కొండేశ్వర ఆలయాన్ని దర్శించు కున్నారు. స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు కల్పించి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో పుత్తూరు డిఎస్‌పి శ్రీనివాసరావు, సీఐ లు చంద్ర శేఖర్ పిళ్ళై, డిసిఆర్‌బి శివ కుమార్ రెడ్డి, సత్యవేడు సర్కిల్ ఎస్ఐ ఓబయ్య, నాగలాపురం పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎడతెరిపి లేని వర్షం

- వీధుల్లో నిలిచిన నీరు
- ఉరుస్తున్న గిరిజనుల ఇళ్లు
- స్పందించని అధికారులు

ప్రజాశక్తి - బాలాయపల్లి : తుపాను కారణంగా మండలంలో ఎడతెరిపి లేని వర్షం కురుస్తోంది. వారం రోజులుగా కురుస్తున్న ముసురు వర్షానికి ప్రజలు ఇళ్లకే పరిమితమయ్యారు. అత్యవసరం ఉంటే తప్ప బయటకు రాకుండా ఇంటి వద్దే ఉన్నారు. వర్షం కారణంగా ప్రధాన దారులు, కాలనీల్లో వర్షపు నీరు నిలిచిపోవడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. మండలంలోని అంబలపూడి గిరిజనుల ఇళ్లు ఉరుస్తున్నాయి. ఇక ఇళ్ల వద్ద మురుగు గుంతలు పొర్లుతున్నాయి.

పొంగి పొర్లుతున్న వాగులు, వంకలు

రాష్ట్ర వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు జన జీవనం స్తంభించింది. రోడ్లు చెరువులను తలపిస్తున్నాయి. వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. వరద ఉధృతి కారణంగా పలుచోట్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం నెలకొంది. రెండ్రోజులుగా వీచిన ఈదురుగాలులకు మండల ప్రజలు ఇళ్లకే పరిమితమయ్యారు. పలు లోతట్టు ప్రాంతాల్లో వర్షం నీరు చేరటంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వరుణుడి జోరుతో గ్రామీణ ప్రాంతాల్లో జనం కష్టాలు వర్ణనాతీతంగా మారాయి.

నీట మునిగిన నారు మళ్లు

మండలంలోని నిండలి, అంబలపూడి, బాలాయపల్లి, యాచవరం, సంగవరం, జయంపు, హస్తకావేరి, పిగిలాం, తదితర గ్రామాల్లో వర్షాల కారణంగా నారుమళ్లు నీటి మునిగాయి. పరిస్థితి రెండు రోజులు పాటు ఇలాగే కొనసాగితే నారు పాడిపోయే పరిస్థితి ఏర్పడుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

మాకు దారి ఎటు సారు..?

వెంకటగిరి: 'మాకు దారి ఎటు సారు..!' అంటూ మున్సిపల్ కమిషనర్‌ను వెంకటగిరి 16 వార్డు ప్రజలు నిలదీస్తున్నారు. వెంకటగిరి మున్సిపాలిటీ పరిధిలోని పూర్ల సింగ్ వీధి మధ్యలో ప్రభుత్వ బోరు, మున్సిపాల్టీ కుళాయి రోడ్డుకు అడ్డంగా ఉండటంతో ఆ వీధిలో నివసిస్తున్న ప్రజలు ఆ దారిన వెళ్లాలంటే ఇబ్బందిగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఇరుకు సందు, వీధి పైగా రోడ్డుకు అడ్డంగా అవి ఉండడంతో వృద్ధులు, అనారోగ్యంతో వున్న వారిని, అత్యవస రంగా నడవలేని వారిని తీ సుకుని వైద్యశాలకు వెళ్లా లన్నా వీటి వల్ల ప్రమాద కరంగా మారిం దన్నారు. అనేక సార్లు ఆ వార్డు కౌన్సిలర్‌కు, మున్సిపల్ అధికారు లకు, సచివా లయ సిబ్బందికి చెప్పినా ఫలితం లేకుండా పోయిం దని వాపోతు న్నారు. ఉన్నతస్థాయి అధికారులు పూర్ల సింగ్ వీధిలో అడ్డంగా ఉన్న బోరు, కుళాయి లను తొల గించాలని పలు వురు కోరుతున్నారు.


రోడ్డుకు అడ్డంగా వున్న తాగునీటి బోరు


దళిత శంఖారావ సభకు తరలివెళుతున్న టిడిపి నాయకులు

'దళిత శంఖారావం'కు తరలిన టిడిపి నాయకులు

ప్రజాశక్తి -కోట : రాష్ట్రంలో నిత్యం దళితులపై జరు గు తున్న దళిత వ్యతిరేక నిర్ణయాలకు నిరసనగా ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎమ్ఎస్ రాజు అధ్యక్షతన డిపిఆర్ కళ్యాణ మండపంలో చేపట్టిన దళితుల శంఖారావం సభకు కోట మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు తిరుమూరు మురళి, సీనియర్ నాయకులు మర్రి పోలయ్య, కోట మండల ఉపాధ్యక్షులు మర్రి అనిల్ ఆధ్వర్యంలో కోట మండల ఎస్సీ నాయకులు, కొత్తపాలెం ఎంపీటీసీ నారాయణ, తిరుపతి పార్లమెంటు ప్రధాన కార్యదర్శి ఇన్నమాల అనొక్, కర్లపూడి కోటేశ్వరరావు, కుదురు శ్రీహరి, పెంచలయ్య, ఏడుకొండలు టిడిపి కార్యకర్తలు, నాయకులు తరలి వెళ్లారు.

గూడూరు రూరల్ : దళిత శంఖారావం కార్యక్రమానికి గూడూరు నియోజక వర్గ పరిధిలోని టిడిపి దళిత విభాగం నాయకులు వాహనా ల్లో గూడూరు పట్టణం నుండి నెల్లూరు కు బయలుదేరి వెళ్లారు. వైసిపికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం టిడిపి ఎస్సీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు పెంచలయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దాడులు, అమానుష సంఘటనలు రాష్ట్ర ప్రజలకు తెలిపే విధంగా దళిత శంఖారావంను పార్టీ చేపట్టిందని తెలిపారు. దళితులకు సంబంధించి 27 సంక్షేమ పథకాలను వైసిపి ప్రభుత్వం రద్దుచేసి దళితులకు ఎంతో మోసం చేసిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సి సెల్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భారతదేశ చరిత్ర, సంస్కృతి గొప్పది

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: భారతదేశ చరిత్ర, సంస్కృతి గొప్పదని హిస్టరీ ఆర్కియాలజి శాఖ అధ్యాపకులు సూర్యనారాయణ అన్నారు. ఎస్‌విపి డిగ్రీ ప్రభుత్వ కళాశాలలో భారతదేశ చరిత్ర –సంస్కృతిపై ఆంధ్ర విశ్వవిద్యాలయం అధ్యాపకులు అతిథి ఉపన్యాసం ఇచ్చారు. ఎస్‌విపి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు విశాఖపట్నంలోని ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి హిస్టరీ ఆర్కియాలజి శాఖ అధ్యాపకులు సూర్యనారాయణ 'భారతదేశ చరిత్ర – సంస్కృతి'పై విద్యార్థులకు ఉపన్యసించారు. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం నుంచి పూర్వ విద్యార్థి అయిన ఎస్వీయూ హిస్టరీ డిపార్టుమెంట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ దీనదయాల్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శ్రీలలిత, జెకెసి కోఆర్డినేటర్ గంగారామ్, తెలుగు విభాగాధిపతి, కళాశాల న్యూస్ రిపోర్టర్ సంక్రాంతి రాజేంద్రుడు, పరంధామ, ఆర్.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఘనంగా నిప్పో ఫౌండేషన్ వేడుకలు

ప్రజాశక్తి -తడ: తడ మండలంలోని నిప్పో కంపెనీలో శుక్రవారం ఘనంగా నిప్పో ఫౌండేషన్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ వ్యవస్థాపకులు పోట్టిపాటి ఓబుల్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఫౌండేషన్ డే వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్న కార్మికులకు వారి కుటుంబ సభ్యులకు వివిధ క్రీడల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన అపోలో వైద్యులు గంగాధర రెడ్డి పరిశ్రమకు చేసిన కృషిని కొనియాడారు. అనంతరం ఆటపాటలతో కార్మికులు, వారి పిల్లలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ ప్రసిడెంట్ శంకర్ రెడ్డి , హెచ్ ఆర్ మేనేజర్ మురళి మోహన్ రావు తో పాటు మ్యాక్సూ నాగరాజు సంతోష్, మోహన్ రామి రెడ్డి పాల్గొన్నారు.

షాపులకు నోటీసులు జారీ

ప్రజాశక్తి -కోట : కోట పంచాయతీలో ఆర్టీసీ వద్ద గల 25 షాపులు కోట గ్రామ పంచాయతీకి చెందుతాయని జూనియర్ సివిల్ జడ్జి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో 2018, ఆగస్టు 29 నుండి 2023 నవంబరు30 వరకు బాడుగలు గ్రామ పంచాయతీకి చెల్లించాలని కోట పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు షాపు వ్యాపారులకు శుక్రవారం నోటీసులును జారీ చేశారు. వారం రోజులలో ఖాళీ చేయాలని వారికి నోటీసులు ద్వారా తెలిపామన్నారు.

జీవనోపాధి ఆదాయ మార్గాలపై అవగాహన

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని మహిళ అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం అకరంపల్లిలోని శ్రీ పద్మావతి మహిళా అభ్యుదయ సంఘం మహిళలకు "మహిళలకు జీవనోపాధి – ఆదాయ మార్గాలు' అంశంపై అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఇంపాక్ట్ ఫౌండేషన్ ప్రసిడెంట్ మునిలక్ష్మీ మాట్లాడుతూ మహిళలు తలుచుకుంటే సాధించలేనిది ఏది లేదని అన్నారు. ఆత్మవిశ్వాసం, మనోబలం, శక్తి సామర్థ్యాలు, ప్రత్యేకమైన ఆలోచన విధానం స్త్రీలకే సాధ్యమని అన్నారు. జీవనోపాధికి గల వివిధ మార్గాలను గురించి వివరించారు. ఐసిటి ఫౌండేషన్ రీజినల్ కోఆర్డినేటర్ లోకేశ్వరి మాట్లాడుతూ స్త్రీలు కలిసి, మెలిసి ఐకమత్యంతో ఏ పని చేసిన గొప్పగా రాణిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యయన కేంద్రం అకాడమిక్ కన్సల్టెంట్ డాక్టర్ శ్రీలత కిషోరి, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ రహిత సమాజం కోసం కృషి చేయాలి


గూడూరు టౌన్‌లో

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : ఎయిడ్స్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఆరోగ్య సూత్రాలు పాటించి ప్రతి ఒక్కరూ ఎయిడ్స్ రహిత సమాజం కోసం కృషి చేయాలని ఎస్‌కెఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా స్థానిక ఎస్‌కెఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల ఎన్ఎస్ఎస్, రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో ఎయిడ్స్‌పై శుక్రవారం అవగాహన సదస్సు, ర్యాలీ నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో రక్తదానం చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పి విజయ మహేష్ , రెడ్ రిబ్బన్ క్లబ్ కో ఆర్డినేటర్ డాక్టర్ పీరకుమార్, అధ్యా పకులు, అధ్యపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

దొరవారిసత్రం: ఎయిడ్స్ నియంత్రణకు అవగాహన ఎంతో అవసరమని దొరవారి సత్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వి చైతన్య సూచించారు. ఎయిడ్స్ నివారణ దినోత్సవంను పురస్కరించుకొని శుక్రవారం ఆరోగ్య సిబ్బం ది మండల కేంద్రంలో ఎయిడ్స్ డే ర్యాలీ నిర్వ హించా రు. ఎయిడ్స్‌పై అవగాహన కల్పిద్దాం.. వ్యాధిని తరిమి కొడదాం, భద్రతే నీ జీవితానికి నేస్తం.. అది లేకపోతే నీ జీవితం అస్త వ్యస్తం, ఎయిడ్స్ అంటుకునే వ్యాధి కాదు.. అంటిం చుకునే వ్యాధి అనే నినాదాలతో ర్యాలీ నిర్వ హించా రు. ఈ సందర్భంగా వైద్యాధికారి చంద్రకళ మాట్లాడుతూ ఎయిడ్స్ నివారణకు ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని ఆరోగ్య సిబ్బందికి సూచించారు. అనంతరం దొరవారిసత్రం గ్రామంలో వీధిలో ర్యాలీ నిర్వహించి నినాదాలు ఇస్తూ ప్రజలకు అవగాహన కలిగించారు ఈ కార్యక్రమంలో సూపరువైజర్ స్టాప్ సిహెచ్ఓ సంపూర్ణమ్మ, పిహెచ్ఎన్ పద్మావతి, హెచ్‌వి మైధిలి, హెల్త్ సూపరువైజర్ గోపి కిరణ్, ఎంఎల్ హెచ్‌పి గాయత్రి, మౌనిక ఆప్తమాలజిస్ట్ లలిత్ కుమార్, ఫార్మసిస్ట్ మమత, హెల్త్ అసిస్టెంట్ సుధాకర్, విజయ్ కుమార్, రత్నయ్య, వెంకటయ్య, ల్యాబ్‌టెక్నీషియన్ మురళి, ఏఎన్ఎమ్ లు దోరతి, శ్రావణి, వజ్రమ్మ, ఆశా కార్యకర్తలు మంజుల, అన్నపూర్ణ, వీరమ్మ పాల్గొన్నారు.



దొరవారిసత్రంలో

క్రైం న్యూస్

రూ. రెండు కోట్లు విలువ చేసే నిషేధిత సిగరెట్లు పట్టివేత


ఎన్‌ఫోర్సుమెంటు అధికారులు స్వాధీనం చేసుకున్న సిగరెట్లు

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న రెండు కోట్ల విలువగల నిషేధిత సిగరెట్లను జిల్లా విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్సుమెంటు అధికా రులు స్వాధీనం చేసు కున్నారు. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్సు మెంటు రీజనల్ అధికారి ఈశ్వర్ రెడ్డి సూచనల మేరకు విజిలెన్స్ అధికారులు గురువారం రాత్రి చెన్నై కోల్‌కత్తా నేషనల్ హైవే లో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఓ భారీ కంటైనర్ లో ఎలాంటి బిల్లులు అనుమతులు లేకుండా వెళుతున్న నిషేధ సిగరెట్లు గుర్తించారు. సంబంధిత వాహనదారుల వద్ద ఎలాంటి అనుమతులు లేకపోవడంతో వాటిని సీజ్ చేశారు. వాటి విలువ కోటి 81 లక్ష 35 వేల రూపాయలు ఉంటుందని అంచనా వేశారు. ఈ తనిఖీలలో ఇన్‌స్పెక్టర్ రవి, చంద్రశేఖర్, నాగ సురేష్, విజయ్ కుమార్, డీఈఈ పాల్గొన్నారు.

జగన్ సీఎం అయితే ఏపీకి పరిశ్రమలు రావు

మాజీ మంత్రి గంటా


మాట్లాడుతున్న మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: జగన్ మరోసారి రాష్ట్ర ముఖ్యమంత్రి అయితే ఆంధ్ర రాష్ట్రానికి ఏ ఒక్క కొత్త పరిశ్రమ కూడా రాదని మాజీ మంత్రి, టిడిపి సీనియర్ నేత గంటా శ్రీనివాసరావు అన్నారు. విశాఖ నుంచి హైదరాబాద్ తరలిపోయిన లూలూ పరిశ్రమే ఇందుకు ఉదాహరణని ఎద్దేవా చేశారు. గంటా శ్రీనివాసరావు శుక్రవారం శ్రీకాళహస్తికి విచ్చే శారు. తన పుట్టినరోజు సందర్భంగా ముక్కంటిని దర్శించు కున్నారు. తదనంతరం టిడిపి శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్‌చార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి స్వగ్రామం ఊరందూరులో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. 4 ఏళ్ల9 నెలల కాలంలో జగన్ రెడ్డి చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. ఏపీ అభివృద్ధి అధ:పాతాళానికి చేరిందని విమర్శించారు. ఒక్క ఛాన్స్, నవరత్న పథకాలు అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్ర ప్రజలను నట్టేట ముంచాడంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. నవరత్నాలు పథకాల్లో ఏ ఒక్క హామీని నూరు శాతం అమలు చేశామని జగన్ అండ్ కో నిరూపిస్తే తామంతా రాజకీయ సన్యాసం పుచ్చుకుంటామని సవాల్ విసిరారు. మద్యపాన నిషేధం, జలయజ్ఞం హామీలు ఏమయ్యాయో ప్రజలు గమనిం చా లని సూచించారు. 'టిడిపి అధికారంలో ఉండగా శ్రీకాళహస్తి కి 25 పరిశ్రమలు వచ్చాయనీ, మరి జగన్ పాలనలో ఏ ఒక్క పరిశ్రమైనా రాష్ట్రానికి వచ్చిందా..?' అంటూ ప్రశ్నించారు. 5వేల మందికి ప్రత్యక్షంగా ఉపాధి కల్పించే అంతర్జాతీయ కంపెనీ లూలూ పరిశ్రమను చంద్రబాబు విశాఖకు తీసుకొస్తే, జగన్ వారిని వెళ్లగొట్టి నిరుద్యోగుల పొట్ట కొట్టాడంటూ విమ ర్శించారు. ఈ నేపథ్యంలో లూలూ అధినేత జగన్ ఉండగా తాము ఏపీ రామంటూ బహిరంగంగా ప్రకటన చేయడం అందరికీ తెలిసిన విషయమే అన్నారు. మరో రెండు నెలల్లో ఏపీకి ఎన్నికల నోటిఫికేషన్ రానున్న నేపథ్యంలో ఉత్తరాంధ్ర పర్యటనకు సీఎం జగన్ వస్తున్నారనీ, ఆయన ఏ ముఖం పెట్టుకొని ఇక్కడికి వస్తున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కు, విశాఖ రైల్వే జోన్, విశాఖ మెట్రో ఏమయ్యాయని ప్రశ్నించారు. 22 మంది ఎంపీలను తన వెంట పెట్టుకున్న జగన్ ప్రత్యేక హోదాను సాధించాల్సింది పోయి మోడీకి ఊడిగం చేస్తున్నారంటూ విమర్శించారు. 'జగన్ విశాఖకు ఏ ముఖం పెట్టుకుని మీరు వస్తున్నారు..? ఉత్తరాంధ్రకు ఇచ్చిన హామీ ఒక్కటైనా నెరవేర్చారా...?' ఉత్తరాంధ్ర వెనుకబాటు తనం నాలుగేళ్ల తొమ్మిది నెలలకు కనబడిందా..?" అంటూ మాజీ మంత్రి, విశాఖ (ఉత్తర) శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు నిలదీశారు. టిడిపి అధికారంలోకి వస్తే రాష్ట్రం మళ్లీ అభివృద్ధి పథంలోకి పయనిస్తుందనీ, మరో మూడు నెలల్లో జగన్ ప్రభుత్వం పడిపోతుందని జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, బొజ్జల సుధీర్ రెడ్డి పాల్గొన్నారు.

సైనిక్,నవోదయ ప్రవేశ పరీక్షపై అవగాహన

ప్రజాశక్తి - క్యాంపస్ : స్థానిక వరదరాజనగర్ లోని విశ్వం టాలెంట్ స్కూల్ లో ఆదివారం ఉదయం 9 గంటలకు సైనిక్, నవోదయ, మిలటరీ స్కూల్స్ లో 2024 విద్యా సంవత్సరంలో జాతీయ స్థాయిలో నిర్వహించే ప్రవేశ పరీక్షపై ఉచిత అవగహన సదస్సు, నమూనా పరీక్ష నిర్వాహించనున్నట్లు కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు, విశ్వం విద్యా సంస్థల అధినేత డాక్టరు ఎన్.విశ్వనాథ్ రెడ్డి తెలిపారు. అవగాహన సదస్సుకు 4వ తరగతి నుండి 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు, వారి తలిదండ్రులు పాల్గొని ఈ పోటీ పరీక్ష వివరాలు, వారి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని పేర్కొన్నారు. పరీక్షలో సీట్లు పొందడానికి మెలుకు వలను, పద్ధతులు వివరిస్తారన్నారు. వివరాలకు 9399976999, 8688888802 నెంబరులకు సంప్రదించాలన్నారు.

అర్హులందరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి: తహశీల్దారు

ప్రజాశక్తి -కోట : రానున్న ఎన్నికలకు అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకుని సద్వినియోగం చేసుకోవాలని కోట తహశీల్దార్ పద్మావతి అన్నారు. శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ కోట మండ లంలో డిసెంబర్ 2,3వ తేదీలలో కొత్త ఓటర్ల నమోదు కోసం స్పెషల్ క్యాంపు నిర్వహిస్తారని, 2024 జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ కొత్త ఓటరు గా నమోదు చేసుకోవాలని, సవరణలు ఏమైనా ఉంటే స్పెషల్ క్యాంపులో వారి వారి పరిధిలో ఉన్న పోలింగ్ కేంద్రంలో బూత్ స్థాయి అధికారులు అందుబాటులో ఉంటా రని తెలిపారు. కోట మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

సంక్షేమ హాస్టల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

ప్రజాశక్తి- రేణిగుంట : సాంఘిక సంక్షేమ హాస్టల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని బీసీ సంఘర్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షు లు పూల వెంకటాద్రి ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం పట్టణం లోని సాంఘిక సంక్షే మ హాస్టల్ ను పూల వెంకటాద్రి యాదవ్ పరిశీలించి సౌకర్యాలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పూల వెంకటాద్రి యాదవ్ మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ హాస్టల్లో వసతులు ఘోరంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. భవనాలు శిథిలావస్థకు చేరాలని మంచాలు బాగా లేవని తెలిపారు. వర్షం పడితే వర్షపు నీరు విద్యార్థులు గదుల్లోకి వస్తున్నాయని విద్యార్థులు తీవ్ర ఇబ్బం దులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శిథిలావస్థకు చేరిన భవనాలను వెంటనే కూల్చివేసి ఆ ప్రదేశంలో కొత్త భవనాలను నిర్మించాలని డిమాండ్ చేశారు. సాంఘిక సంక్షేమ హాస్టల్ లో మెరుగైన వసతులు కల్పించకపోతే విద్యార్థులతో కలిసి బీసీ సంఘర్షణ సంఘం రాష్ట్ర ప్రభుత్వంపై పోరా టాలకు సిద్ధమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు.


సంక్షేమ హాస్టల్‌లో సమస్యలు అడిగి తెలుసుకుంటున్న వెంకటాద్రి

బ్యాంకర్లు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలి: ఎంపి

ప్రజాశక్తి -తిరుపతి టౌన్: ప్రభుత్వ ప్రాధాన్యత గల పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి రుణాలు మంజూరు చేయాలని తిరుపతి ఎంపి గురుమూర్తి బ్యాంకర్లను ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం స్థానిక జిల్లా కలెక్టరేట్లోని వి సి హాలులో ఎంపి గురుమూర్తి, జాయింట్ కలెక్టర్ డి.కే.బాలాజీ, లీడ్ బ్యాంక్ మేనేజర్ సుభాష్, ఆర్బిఐ ఎల్డిఓ పూర్ణిమ లతో కలిసి జిల్లా స్థాయి రివ్యూ కమిటీ (డి ఎల్ ఆర్సి) సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్యత గల పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి రుణాలు మంజూరు చేసేలా చూడాలని తెలిపారు. బ్యాంకర్లు గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రధాన మంత్రి ఉజ్వల యోజన, కిసాన్ క్రెడిట్ కార్డ్, ముద్ర యోజన, జన ధన్ యోజన, జీవన జ్యోతి బీమా యోజన వంటి పథకాల గురించి అవగాహన కల్పించి ఎక్కువ రుణాలు మంజూరు చేసేలా దృష్టి పెట్టాలని తెలిపారు. ఎడ్యుకేషన్, ఎం ఎస్ ఎం ఈ లకు ప్రాధాన్యమిస్తూ రుణాలు మంజూరు చేయాలని తెలిపారు. రుణాలను మంజూరు చేయడంలో కొంతమంది బ్యాంకర్లు వెనుకబడి ఉన్నారని వారు కూడా వారికి నిర్దేశించబడిన లక్ష్యాలకు అనుగుణంగా లబ్దిదారులకు అవసరమైన సహకారం అందించి రుణాలు విరివిగా మంజూరు చేయాలన్నారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంకర్లు నిర్దేశించిన లక్ష్యాల మేరకు సకాలంలో రుణాలను మంజూరు చేయాలన్నారు. బ్యాంకర్లు ఎడ్యుకేషన్ రుణాలను ప్రాధాన్యతగా తీసుకుని మంజూరు చేయడం వల్ల విద్యార్థులు కుటుంబాలకు ఆర్థికంగా అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని తెలిపారు. బ్యాంక్ లింకేజ్, జగనన్న తోడు, జగనన్న పాల వెల్లువ లబ్దిదారులకు రుణాలు అందేలా బ్యాంకర్లు సమన్వయంతో పని చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఇంటిగ్రేటెడ్ డెవలప్ మెంట్ సొసైటీ క్రింద సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ లిటరసి క్యాంపెయిన్లను ఏర్పాటు చేయాలని తెలిపారు. వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించేలా బ్యాంకర్ల భాగ్యస్వామ్యం ఉండాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఇండియన్ బ్యాంక్ ఎజిఎం రాజేష్, డిఆర్డిఏ పి డి జ్యోతి, మెప్మా పీడీ రాధమ్మ, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ప్రతాప్ రెడ్డి, నాబార్డ్ డిడిఎం సునీల్ పాల్గొన్నారు.

ప్రతి సవాళ్లకు సిఇలు పరిష్కారం చూపాలి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: దేశం ఎదుర్కొనే ప్రతి సవాళ్లకు సివిల్ ఇంజనీర్లు పరిష్కారాలు కనుగొనాలని తిరుపతి ఐఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ సత్యనారాయణ సూచించారు. స్థానిక తిరుపతి ఐఐటీలో శుక్రవారం సివిల్ అండ్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీరింగ్ విభాగం, ప్లాస్టిక్ ఫైబర్ కార్పొరేషన్, స్వాన్ సైంటిఫిక్ ఎల్ఎల్పి ఆధ్వర్యంలో సుస్థిర వ్యర్థజలాల నిర్వహణ–అధునాతన చికిత్స' అనే రోజుల వర్క్‌షాప్ నిర్వహించారు. ప్రొఫెసర్లు డాక్టర్ నర్సమ్మ, డాక్టర్ సత్యనారాయణ భారతదేశం ప్రస్తుతం ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి, వాటి పరిష్కార మార్గాల గురించి విద్యార్థులకు విశదీకరించిచారు. సివిల్ ఇంజనీరింగ్ లో వాటర్ క్యారెక్టరైజేషన్, వాటర్ రిసోర్స్ రికవరీ, నా నోటెక్నాలజీలో అభివృద్ధి చెందుతున్న సాంకేతికతల పరిజ్ఞానంపై అవగాహన కల్పించారు. నిజ జీవితంలో ఈ పద్ధతులు అవలంబించే సమయంలో అనుసరించాల్సిన సాంకేతికతపైపిపి ద్వారా తెలిపారు.

జాతీయ పోటీలకు చిత్తూరు జిల్లా ఆర్చరీ క్రీడాకారుల ఎంపిక

ప్రజాశక్తి - క్యాంపస్ : చిత్తూరు జిల్లా ఆర్చరీ క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించారు. ధనుంజయ ఆధ్వర్యంలో పలువులు క్రీడాకారులు జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మన్యం జిల్లా పార్వతీపురం లో మూడు రోజులపాటు జరిగిన 69వ రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీలలో చిత్తూరు జిల్లాకు చెందిన పలువురు రాష్ట్రస్థాయిలో స్వర్ణ ,రజిత,కాంస్య పతకాలను సాధించడమే చిత్తూరు జిల్లా టీం ఓవరాల్ ఛాంపియన్ గా గెలుపొందింది. తిరుపతికి చెందిన అంజన అండర్ 19 లో 30 మీటర్లు 50 మీటర్లలో స్వర్ణ పతకాలు సాధించగా, గోనుగుంట్ల యశశ్రీ అండర్ 19 లో 30 మీటర్లు 50 మీటర్లలో రజిత పతకాలను సాధించింది. స్నేహిత అండర్ 19 లో కాంస్య పతకం 30 మీటర్ల లో సాధించింది. అదేవిధంగా అండర్ 19 లో సుదర్శన్ శ్రీనివాస్ సిల్వర్ పతాకాన్ని సాధించగా సుజిత్ రెడ్డి కాంస్య పతకం సాధించారు. అండర్ 17 లో సాయి సుజల బంగారు పతాకాన్ని సాధించగా గీతిక కాంస్య పతాకాన్ని సాధించింది. అండర్ 14 విభాగంలో శ్రద్దానీ సిల్వర్ పతాకాన్ని వెండి పతాకాన్ని లోహిత కాంస్య పతకాన్ని సాధించగా, బాలురు విభాగంలో పృథ్వి కాంస్య పతాకాన్ని, ధనుష్ కుమార్ బంగారు పతాకాన్ని సాధించారు. అటు ఓవరాల్ ఛాంపియన్షిప్ కూడా చిత్తూరు జిల్లా ఆర్చరీ టీం సాధించడం పట్ల కోచ్ ధనుంజయ హర్షం వ్యక్తం చేశారు. తమ కోచ్ ఆధ్వర్యంలో తాము తీసుకున్న శిక్షణ తమకు సత్ఫలితాలను ఇచ్చిందని భవిష్యత్తులో జాతీయ స్థాయిలో కూడా మంచి ఫలితాలు సాధిస్తామని ఆర్చరీ క్రీడాకారులు తెలిపారు.



వల్లివేడును అభివృద్ధి చేసిన ఘనత వైసిపి ప్రభుత్వానిదే: నేదురుమల్లి



ప్రజాశక్తి -వెంకటగిరి రూరల్ : రూ.13.80 కోట్లతో వల్లి వేడును అభివృద్ధి చేసిన ఘనత వైసిపి ప్రభుత్వానిదే అని ఆంధ్రప్రదేశ్ కమ్యూ నిటీ డెవలప్‌మెంట్ బోర్డ్ చైర్మన్ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి అన్నారు. టిడిపి ప్రభుత్వ పాలనలో చేసిన అభివృద్ధి శూన్యమని, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలనలో పేదలకు భూ పంపిణీ చేశారని, వారి పాలనలో తమ తల్లి రాజ్యలక్ష్మి మంత్రి గా ఉన్నప్పుడు వలివేడుకు 200ల ఎకరాలకు వ్యవసాయ భూమికి పట్టాలు ఇచ్చారని ఆయన పేర్కొన్నారు. వల్లివేడులో నిర్వహించిన 'వై ఎపి నీడ్స్ జగన్?' కార్యక్రమానికి నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర చేసి బడుగు బలహీన వర్గాల ఎలాంటి సంక్షేమ పథకాలు అందించాలో ప్రజల మధ్య తెలుసుకొని వాటిని అమలు చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. వలివేడు సచివాలయ పరిధిలో నవరత్నాల సంక్షేమ పథకాల అమలులో భాగంగా బటన్ నొక్కి రూ.13 కోట్ల 80 లక్షల రూపాయలు ప్రజలకు లబ్ధి చేకూర్చుందన్నారు. ఆయనను మళ్లీ 2024 లో ఎన్నికల్లో మరో మారు ముఖ్యమంత్రిని చేస్తే అందరికీ సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షులు కేతిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, వల్లివేడు సర్పంచ్ కే నిర్మల, వైస్ ఎంపీపీ వీరి పెంచలయ్య, ఎంపీటీసీలు జై వరమ్మ, పుల్లూరు శ్రీదేవి, వైసిపి నాయకులు బర్రి రామచంద్ర రెడ్డి, మోహన్ రెడ్డి, రాజారెడ్డి, సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

వెంకటగిరి : వై ఏపీ నీడ్స్ జగన్ ప్రోగ్రాంలో వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త రామ్ కుమార్ రెడ్డి అన్నారు. వెంకటగిరి మున్సిపాలిటీ పరిధిలోని 25 వ వార్డులో కౌన్సిలర్ సుభాని అధ్యక్షతన జరిగిన 'ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలి?' అనే సభలో ఆయన మాట్లాడుతూ సంక్షేమ పతథకాలు అమలు చేస్తున్న వైయస్ జగన్మోహన్ రెడ్డిని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణ కన్వీనర్ గుమ్మల్లపు ఢిల్లీ బాబు, వైస్ చైర్మన్ ఉమామహేశ్వరి, ఎం ఎ నారాయణ, కౌన్సిలర్లు నార్ శేఖర్, ఆరి శంకరయ్య, కందటి కళ్యాణి, ప్రమీల, గోపాలకృష్ణ, ప్రసాద్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

కోట : సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సకాలంలో సద్వినియోగం చేసుకోవాలని వైసిపి సీనియర్ నాయకులు చేవూరు.నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం కోట మండలంలోని ఊనుగుంటపాలెం సచివాలయ కేంద్రంలో ఏర్పాటు చేసిన 'ఆంధ్రప్రదేశ్ కు జగనే సీఎం ఎందుకు కావాలి?' అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. మొట్టమొదటగా పంచాయతీ సెక్రటరీ రాఘవయ్య ఆధ్వర్యంలో ఎంపీపీ దాసరి అంజమ్మ, జడ్పిటిసి దాసరి.కోటయ్య ఈఓపిఆర్డి షేక్.నయీమ్ చేతుల మీదుగా జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల వివరాలు పట్టికను ఆవిష్కరించి అనంతరం షేక్.అమీర్ బీ కిడ్నీ వ్యాధితో బాధపడుతూ డయాలసిస్ కోసం సీ.కే.డి.యు పెన్షన్ కింద మొదట పదివేల రూపాయలు అందించారు. అంతేకాకుండా ప్రతినెలా వారికి పదివేల రూపాయలను అందజేస్తున్నట్లు పంచాయతీ సెక్రటరీ రాఘవయ్య తెలిపారు. వైసీపీ కార్యాలయ ఆవరణలో వైసీపీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు చేవూరు.నాగేశ్వరరావు, ఎంపిపి దాసరి. అంజమ్మ జడ్పిటిసి దాసరి.కోటయ్య, వాకాడు మండలం ఏఎంసి డైరెక్టర్ గోనుపల్లి. మస్తానయ్య,ఈవోపీఆర్డి షేక్ నయమ్, పంచాయతీ కార్యదర్శి రాఘవయ్య, సర్పంచి చెంగయ్య,తదితర వైసిపి నాయకులు సుబ్రహ్మణ్యం, సచివాలయ సిబ్బంది,గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

తడ: 'వై ఏపీ నీడ్స్ జగన్?'లో నేడు తడ మండల లో తడ కండ్రిగ 2 సర్పంచ్ తుమ్మ జయప్రద సభకు అధ్యక్షత వహించారన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీడీఓ ఆమోస్ బాబు . 'ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలంటే?' కార్యక్రమంలో భాగంగా జగనన్న ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన పథకాలను వివరించారు. చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు తెలిపారు. వైఎస్ఆర్సిపి కన్వీనర్ కెలవి .ఆర్ముగం అధ్వర్యం లో జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఎంపీపీ కొలవి రాఘు , టి. శశి కుమార్ , మండల కో–ఆప్షన్ హుస్సేన్ , వైస్ ప్రసిడెంట్ ఆఫ్రిది , వార్డ్ మెంబర్ సులోక్షణ, షణ్ముగం ,బి.గురు స్వామి పాల్గొన్నారు.